అర్హులందరికీ పింఛన్లు

విశాలాంధ్ర - అనపర్తి : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత 65 ఏళ్ళకు కాకుండా 60 ఏళ్ళు నిండగానే అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక దేవస్థానం కాలనీ(చిన పొలమూరు వద్ద)లోని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి శెట్టిబలిజ కళ్యాణ మండపంలో పెన్షన్ల పెంపు, కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతకు మునుపు పెన్షన్ల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగి తెచ్చుకోవాల్సి వచ్చేదని, లేవలేని వృద్ధులు సైతం పెన్షన్ల కోసం వెళ్లవలసి వచ్చేదని నేడు తెల్లవారకుండానే ఇంటికి తెచ్చి ఇచ్చే పరిస్థితి సీఎం జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఏర్పాటు చేశారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అనపర్తిలో పెండింగ్లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్య తీర్చడానికి 2 వేల మందికి స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రుణాలు కూడా ఇప్పించారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జెడ్పీటీసీ సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, రాష్ట్ర బత్రాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, సర్పంచ్, ఉపసర్పంచ్ వారా కుమారి, చిర్ల వీర్రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టేకి ఆయకట్టుకు నీరు అందక రైతుల ఇబ్బందులు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమలో తమ ఆయకట్టుకు సాగునీరందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని టేకి ఆయకట్టు రైతులు మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. అంగరలోని మధ్యాహ్నపు అమ్మవారి ఆలయం సమీపాన నుంచి టేకి వాటర్ ట్యాంక్ వరకూ గల ఆయకట్టుకు సాగునీరు అందడంలేదన్నారు. దీంతో రబీ సాగు పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడిందన్నారు. ఆలమూరు కెనాల్ నుంచి వెదురుమూడి మీదుగా తమ ఆయకట్టుకు నీరు ప్రవహించాల్సి ఉందన్నారు. ఆయా మార్గాల్లో పూడిక పేరుకుపోవడంతో తమకు సమస్య తలెత్తుతుందన్నారు. సంబంధిత రైతులు స్పందించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రబీకి సాగునీరు అందక మేము చాలా ఇబ్బంది పడుతున్నాం. నాట్లు వేయడానికి నీరు అందక మేము చాలా ఇబ్బంది పడుతున్నాం. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారని కోరుకుంటున్నాం అన్నారు. కార్యక్రమంలో మేడిశెట్టి రామకృష్ణ, కుక్కల సత్యనారాయణ, చింత సూర్యనారాయణ, గుత్తుల సుబ్బారావు, ఎరుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులకు రూ.పది వేల ఆర్థిక సహాయం అందించాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : పంచ వృత్తుల (వడ్రంగి, స్వర్ణకార, కమ్మరి, కంచర, శిల్పి) విశ్వబ్రాహ్మణులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నగర కో-కన్వీనర్ కొమ్మోజు దుర్గారావు కోరారు. నగరానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని దుర్గారావు కలిసి విశ్వబ్రాహ్మణుల ఆర్థిక సమస్యలు, ఇబ్బందులు గురించి ముఖ్యమంత్రికి వివరించారు. బీసీలలో కొన్ని కులాలకు ఇస్తున్నట్లుగా విశ్వబ్రాహ్మణులకు కూడా రూ.పదివేలు ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి జగన్ను కోరారు. ఎంపీ మార్గాని భరత్ రామ్, వైసీపీ నగర అధ్యక్షులు అడపా శ్రీహరిలు కూడా పంచవృత్తుల విశ్వబ్రాహ్మణులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలతో పాటు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని, విశ్వ బ్రాహ్మణులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించే విధంగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ పథకాలతో ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పథకాల ద్వారా ప్రజల జీవితాలలో వెలుగులు నింపారని కొనియాడారు.

ఆదిత్యలో ఘనంగా న్యూటన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థల ప్రాంగణంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదిత్య గ్రంథాలయ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో న్యూటన్ 380వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి న్యూటన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ న్యూటన్ ఒక ఆంగ్ల, గణిత, భౌతిక శాస్త్రవేత్త, ఖగోళవేత్త, వేదాంతి, రచయిత ఆయన సహజ తత్వవేత్తగా గుర్తించబడ్డారని అన్నారు. అనంతరం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కే మనోజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక యుగంలో వైజ్ఞానిక విప్లవానికి శ్రీకారం చుట్టిన శాస్త్రవేత్త సర్ ఐజాక్ న్యూటన్ చరిత్రలో నిలిచారని, గురుత్వాకర్షణ శక్తిని సౌర కుటుంబ చలనానికి మూల సూత్రాన్ని ఆవిష్కరించి, చీకట్లను పారద్రోలిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ అఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ మరియు లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ వారు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేత లైన విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిఎస్వివిఎస్ కుమార్, కె మనోజ్ కుమార్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, గ్రంథాలయ అధికారి కెవి రమణ, ప్రొఫెసర్ ఉమా ఫణీంద్ర కుమార్, ఫాకల్టీ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

వృద్ధులకు వాగ్దానాలు అమలు చేసిన ఘనత జగన్దే

విశాలాంధ్ర - గోపాలపురం : జనవరి 4 ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడంలో మాట మార్చని మడం తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు బుధవారం స్థానిక ఏఎంసీ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన తలారి వెంకట్రావు మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా ప్రజలకు 99% వాగ్దానాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జి. జనార్ధన్, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ కాకులపాటి లలిత, మండల పార్టీ అధ్యక్షుడు పోతిరెడ్డి నాగరాజు, ఎస్కే ఖాదర్ వలీ, రామ్మోహన్ రెడ్డి, వెలగా శ్రీరామ్మూర్తి , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్లు పెంచి పేదలకు సాయం చేసిన సీఎం

విశాలాంధ్ర - కాట్రేనికోన : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్ పెన్షన్ల సొమ్ము రు.2750 పెంచి పేదలకు ఎంతో సాయం చేశారని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. కాట్రేనికోన మార్కెట్ యార్డ్లో బుధవారం జరిగిన కార్యక్రమంలో 423 మంది నూతన పెన్షన్ దారులకు 16 లక్షల 85000 రూపాయలను సొమ్మును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాలేపు లక్ష్మి దర్మరావు, జెడ్పిటిసి నేల కిషోర్ కుమార్, మండల కన్వీనర్ నల్ల నరసింహమూర్తి, మండల వ్యవసాయ సలహాదారులు నడింపల్లి సూరిబాబు, కందికుప్ప సొసైటీ అధ్యక్షులు యేడిది సుబ్బారావు, ఎంపీడీవో కామేశ్వరరావు, తహసిల్దార్ బండి మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

దుర్మార్గపు జీవోలు రద్దు చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శనలు, బహిరంగ సభలు నిర్వహించవద్దని విడుదల చేసిన జీవోలను తక్షణమే రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులోగా భాగంగా కాకినాడ జిల్లాలో కాకినాడ ధర్నా చౌక్ సెంటర్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ ధర్నాలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన దుర్మార్గమైన జీవోలు తక్షణమే రద్దు చేయాలని, ఈ ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని అన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలి కనబడుతుందని పేర్కొన్నారు. వైఎస్ఆర్సీపీ గడపగడపకు వైయస్సార్ పేరున ప్రదర్శనలు, పాదయాత్రలు, బహిరంగ సభలు చేస్తే ఈ జీవోలు వారికి వర్తించవా అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జి. లోవరత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దిరెడ్డి సత్యనారాయణ, వేలిశెట్టి రామదాసు, దూరం పూడి రాజు, రామయ్య, బి.లక్ష్మీనారాయణ, గంగాధర్, రాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

- కాకినాడ ఎంపీ వంగా గీత

విశాలాంధ్ర - కాకినాడ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మానవతా దృక్పథంతో పరిపాలన సాగిస్తున్నారని..లబ్ధిదారులకు గౌరవం కల్పిస్తూ పథకాలు అందిస్తున్నారని కాకినాడ ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. బుధవారం కాకినాడ స్మార్ట్సిటీ కార్పొరేషన్ సమావేశ మందిరంలో వైఎస్సార్ పెన్షన్ కానుక కింద నెలనెలా అందించే మొత్తాన్ని రూ. 2,500 నుంచి రూ. 2,750కు పెంచి, పంపిణీచేసే జిల్లాస్థాయి కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా ఛైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, కాకినాడ కమిషనర్ కె.రమేష్, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహరావు, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో ఎంపీ వంగా గీత మాట్లాడుతూ మంచి మనసున్న మనిషి ముఖ్యమంత్రి అయితే పరిపాలన ఎలా అందుతుందో తెలిపేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి నిదర్శనమని పేర్కొన్నారు. కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న నవరత్నాలు కార్యక్రమాల్లో వైఎస్సార్ పెన్షన్ కానుక ముఖ్యమైందన్నారు. జిల్లాలో 2023, జనవరి నుంచి 2,76,414 మంది లబ్ధిదారులకు నెలకు రూ. 76.02 కోట్లు అందిస్తున్నట్టు తెలిపారు. శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహితంగా, సిఫార్సుల అవసరం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులు, మాజీ కార్పొరేటర్లు తదితరులు హాజరయ్యారు.

ఇచ్చిన మాటకు కట్టుబడ్డ సీఎం జగన్

మంత్రి విశ్వరూప్

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర ప్రభుత్వం పేదరికమే ప్రామాణికంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు చేస్తోందని పింఛన్లు తొలగింపనే దుష్ప్రచారంలో ఎంత మాత్రం వాస్తవం లేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ స్పష్టం చేశారు. బుధవారం వైయస్సార్ పింఛన్ కానుక వారోత్సవాల్లో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పెంచిన సామాజిక భద్రత పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మూడు విడతలుగా సామాజిక భద్రతా పింఛన్లు పెంచుతూ వస్తున్నారని అన్నారు. ప్రస్తుత మూడో విడతలో రూ.2500 నుండి రూ.2,750లకు పెంచారని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్లు మంజూరు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రికే దక్కుతుందన్నారు. స్థానిక పురపాలక సంఘ పరిధిలో నూతనంగా 550 మంది లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్లు మంజూరు చేసినట్టు తెలిపారు. స్థానిక అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సుమారు 1200 మందికి నూతనంగా పింఛన్ల మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. స్థానిక జెడ్పీటీసీ సభ్యురాలు కే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 2019లో కేవలం 2000 రూపాయలు మాత్రమే ఉండే సామాజిక భద్రతా పింఛన్లు రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పని విధంగా పెంచుతూ వస్తోందని అన్నారు. పురపాలక సంఘ అధ్యక్షురాలు రెడ్డి సత్య నాగేంద్ర మణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తూ.చా తప్పకుండా సామాజిక భద్రతా పింఛన్లు పెంచుతూ చిత్తశుద్ధిని చాటుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్ పిటిసి పందిరి శ్రీహరి మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు సంసాని బులినాని స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇదేం కర్మ రాష్ట్రానికి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం తాళ్ళరేవు పంచాయతీలో ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జి దాట్ల సుబ్బరాజు ఆదేశానుసారం బుధవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిత్యవసర సరుకుల ధరలు, కరెంట్ బిల్లులు ఏవిధంగా తీసేవారు, సంక్షేమం, అభివృద్ధి ఏవిధంగా చేసేవారో తెలియజేశారు. చంద్రబాబుని మరల ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మందాల గంగ సూర్యనారాయణ, వాకపల్లి చిరంజీవి, రోళ్ళ చక్రవర్తి, గంజా సూరిబాబు, మేడిశెట్టి సత్తిబాబు, వినోద్, సతీష్, తాతీలు, పాలెపు నాగేశ్వరావు, బండారు శ్రీను, ధూళిపూడి వెంకటరమణ (బాబి) తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్

విశాలాంధ్ర - ఆలమూరు : తూచా తప్పకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుని అవ్వా తాతల ముఖములో చిరునవ్వులు నింపిన ప్రభుత్వం జగనన్న సర్కార్ అని కొత్తపేట శాసన సభ్యుడు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఎంపీపి తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న జగ్గిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల హామీలో భాగంగా పెన్షన్ను దశల వారీగా పెంచుతామన్న ఇచ్చిన హామీ మేరకు రూ.250 రూపాయలు పెంచారని తెలిపారు. అనంతరం ఆయన నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్ గుర్తింపుకార్డులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె జాన్ లింకన్, తాశిల్ దార్ జి లక్ష్మిపతి, జడ్పీటీసి తోరాటి సీతామాలక్ష్మి రాంబాబు, వైఎస్సార్ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, పలు శాఖల అధికారులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, సొసైటీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనరు, మండల స్థాయి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్

విశాలాంధ్ర - అమలాపురం : జగనన్న ఇళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో కోనసీమ అంబేద్కర్ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న డేగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన జగనన్న కాలనీలు మౌలిక వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయని విమర్శించారు. పెరిగిన ఇసుక, సిమెంట్, నిర్మాణ వ్యయం వలన ప్రభుత్వం ఇచ్చిన రూ.1 లక్ష 80 వేలు ఏమాత్రం సరిపోదన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 34 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టామని కల్లబొల్లి కబుర్లు చెబుతోందన్నారు. ఆచరణలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. పెరిగిన ధరల భారాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే రూ.5 లక్షలు మంజూరు చేయాలన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని, ఉక్కు పరిశ్రమను కాపాడుకోవడానికి సీపీఐ, కార్మిక శ్రేణులు అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. విశాఖలో ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనలకు మద్దతుగా ఈనెల 23, 24 తేదీలలో డివిజన్ కేంద్రాల వద్ద నిరాహార దీక్షలు, 25వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి సత్తిబాబు మాట్లాడుతూ కోనసీమ వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలపై కోనసీమ అభివృద్ధి మండలి ఏర్పాటు చేసి సంయుక్తంగా ముందుకు పోవాలని ప్రతిపాదన చేశారు. పార్టీ పని, విభజన చేసి సబ్ కమిటీలు వేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రతిపాదించగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో రాము, రామకృష్ణ, వెంకటేష్, అడపా సత్యనారాయణ, సిహెచ్ కేశవ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

పథకాల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇవ్వాలి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : క్షేత్రస్థాయిలో పరిశీలించి సంక్షేమ పథకాలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతనంగా మండలంలో మంజూరైన 443 నూతన పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి బుధవారం పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు నూతన పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రిగా పనిచేసి హామీలు ఇచ్చారు తప్ప ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అధికారం వచ్చిన ఆరు నెలలకే లక్ష 30 వేల ఉద్యోగాలు కల్పించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.

దాదాపు 35 నుండి 40 పథకాలు ప్రవేశ పెట్టిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. రామారావు, ఎంపీపీ కారే సుధా శ్రీనివాస్, జడ్పిటిసి గుబ్బల తులసి కుమార్, వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, చెట్టు బత్తిన సురేష్ కుమార్(నాని), రాష్ట్ర వైఎస్సార్సీపీ నాయకులు రావు చిన్నారావు, సర్పంచులు పొలని దొరబాబు, కర్రీ చెన్నారావు, గవర గంగాభవాని నాగేశ్వరరావు, నక్క మణికంఠ బాబు, ఎంపీటీసీ దాకే నాగమహేశ్వరి రాజకుమార్, మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్ పాల్గొన్నారు.

ఘనంగా మెట్ల 81వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - అమలాపురం : మాజీ మంత్రి, కీ.శే. డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు 81వ జయంతి సందర్భంగా మెట్ల సత్యనారాయణ రావు స్మృతి వనం(ఘాటు) వద్ద బుధవారం పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, అమలాపురం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అమలాపురం పార్లమెంట్ ఇన్చార్జి గంటి హరీష్ మాధుర్, బండారు సత్యానందరావు, గొల్లపల్లి సూర్యారావు, నామన రాంబాబు, దాట్ల బుచ్చిబాబు, అయితాబత్తుల బుచ్చిమహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు చిల్లా జగదీశ్వరి, చెల్లి వివేకానంద, మెట్ల రమణ బాబు, చిక్కాల గణేష్, అల్లాడి స్వామి నాయుడు, నల్లా స్వామి, దేశం శెట్టి లక్ష్మీనారాయణ, పెచెట్టి విజయలక్ష్మి, మాకిరెడ్డి పూర్ణిమ, అధికారి బాబ్జి, రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జిల్లా నలు మూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్, మెట్ల ఘాట్ను సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ పందిరి శ్రీహరి, యువ నాయకుడు పినిపే శ్రీకాంత్, కుడుపూడి సత్య శైలజ, కుడుపూడి భరత్ భూషణం, మట్టపర్తి నాగేంద్ర, సంసాని బులినాని తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

02.1.2023 ఉదయం **10** గంటలకు కొవ్వూరు మెరకవీధి నుండి మెయిన్ రోడ్ వైపు బైక్ పై వెళుతుండగా **586/2016 నంబర్ కలగర వెంకట కృష్ణారావు** వగైరా నుండి వ్రాయించుకున్న బుడుపుల ప్రసన్న (భర్త సుభాకర్) అనే పేరుతో ఉన్న దస్తావేజులు పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్ కు తెలుపగలరు.

బుడుపుల ప్రసన్న W/o. సుభాకర్,
డోర్ నెంబర్.. 2-3-20,
4వ వార్డు, మెరకవీధి,
కొవ్వూరు, తూగో జిల్లా.
ఫోన్..9437053955

లక్ష క్వింటాళ్ల ధాన్యం సేకరణ

విశాలాంధ్ర - సీతానగరం : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా లక్ష క్వింటాళ్లు ధాన్యం సేకరణ చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి సూర్య రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సూర్య రమేష్ విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం సేకరణ రైతులకు మద్దతు ధర పొందాలని భావించిన సీఎం జగన్మోహన్ రెడ్డి కష్ట నష్టాలకు ఓర్చి అనేక ఒడిదుడుకులకు తట్టుకొని వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు సమిష్టిగా పని చేశారని అన్నారు. మండల వ్యాప్తంగా 14 కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక లక్షా 15వేల 546 క్వింటాలు ధాన్యం రైతుల వద్ద నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిందని అన్నారు. అలాగే కొనుగోలు చేసిన రైతులకు 21 రోజులకు నగదు తమ ఖాతాలలో జమ అవుతుందని అన్నారు. రైతులు రెండవ పంటకు కూడా ఈ పంట నమోదు తప్పనిసరి సూచించారు.

పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు

విశాలాంధ్ర - మండపేట : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని మండపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మండపేట ఏడిద రోడ్డులోని విజయ ఫంక్షన్ హాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లను ఆయన బుధవారం పంపిణీ చేశారు. మండపేట టౌన్ మండలాలకు సంబంధించిన కొత్త పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత టిడిపి హయాంలో టిడిపి నాయకులు కార్యకర్తలు జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాలపై పింఛన్లు ఇచ్చేవారని దుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వంలో అర్హులను అందలం ఎక్కిస్తున్నారని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి న్యాయం చేసేలా తమ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. మండపేట ఎంపీడీఓ ఐదం రాజు, మునిసిపల్ మేనేజర్ తాతపూడి కనకరాజు, ప్రత్యేక అధికారి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు పెంచి పేదలకు సాయం చేసిన సీఎం

విశాలాంధ్ర - కాట్రేనికోన : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్ పెన్షన్ల సొమ్ము రూ.2750 పెంచి పేదలకు ఎంతో సాయం చేశారని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. కాట్రేనికోన మార్కెట్ యార్డ్లో బుధవారం మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో 423 మందికి నూతన పెన్షన్ దారులకు సొమ్ము 16 లక్షల 85000 రూపాయలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాలేపు లక్ష్మి దర్మరావు, జెడ్పిటిసి నేల కిషోర్ కుమార్, మండల కన్వీనర్ నల్ల నరసింహమూర్తి, మండల వ్యవసాయ సలహాదారులు నడింపల్లి సూరిబాబు, కందికుప్ప సొసైటీ అధ్యక్షులు యేడిది సుబ్బారావు, ఎంపీడీవో కామేశ్వరరావు, తహసీల్దార్ బండి మృత్యుంజయరావు, వైస్ ఎంపీపీ సానబోయిన నాగేశ్వరరావు, సంసాని నాగేశ్వరరావు, గ్రామ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

భూ ఆక్రమణ పై స్పందనలో ఫిర్యాదు

చంపేస్తానని బెదిరిస్తున్నారని ఆందోళన

విశాలాంధ్ర - అమలాపురం : అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామానికి చెందిన తన భూమిని అమలాపురానికి చెందిన బీజేపీ నాయకుడు నల్లా పవన్ కుమార్ ఆక్రమణ చేస్తున్నారని బోడసకుర్రుకు చెందిన నార్ని శ్రీరాములు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కి ఫిర్యాదు చేసారు. వివిధ సర్వే నెంబర్లలో ఉన్న 0.72 సెంట్ల భూమిని పవన్ కుమార్ బలవంతంగా తన భూమిని లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని నార్ని శ్రీరాములు ఆందోళన వ్యక్తంచేశారు. తరచూ తనకు బీజేపీ రాజ్యసభ సభ్యులు తనకు బాగా తెలుసునని ఆయన పేరు చెప్పి తనను చంపేస్తానని బెదిరిస్తున్నారని నార్ని శ్రీరాములు స్పందన పిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయమై రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజుకు ఫిర్యాదు చేశానని నార్ని తెలిపారు. తన భూమి తనకు ఇవ్వాలని నార్ని శ్రీరాములు కోరారు.

అవ్వ తాతలకు ఆర్థిక భరోసా

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కొత్తపేట నియోజకవర్గంలో ఇకపై ప్రతీ నెలా 1వ తేదీన అవ్వ తాతలకు రూ.2750 వైయస్ఆర్ పెన్షన్ కానుక రూపంలో అందించనున్నారని, వైయస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా మనల్ని కని, పెంచిన అవ్వ తాతలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని ప్రభుత్వ విప్ మరియు శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయాల వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన 3648 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రజా సంకల్ప పాదయాత్రలో అవ్వ తాతల కష్టాలు స్వయంగా విని పెన్షన్లను దశల వారీగా 3000 పెంచుకుంటూ వెళ్తామని ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

విశాలాంధ్ర -గోపాలపురం: పొలం బడి లో భాగస్వామ్య కార్యాచరణ ప్రణాళిక రైతుకు అతి ముఖ్యమైనదని కొవ్వూరు ఏడిఏ పి.చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మండలం లోని వెంకటాయపాలెం గ్రామంలో ఏడిఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ మేలైన వ్యవసాయ,రైతులకు ధ్రువీకరణ వ్యవసాయ , ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఐదు గ్రూపులుగా విభజించి పొలంలో ఉన్నటువంటి మిత్ర పురుగులు , శత్రు పురుగులు డేటాను సేకరించారు. రానున్న వారం రోజుల్లో ఏమైనా సస్యరక్షణ కొరకు మందులు వాడాల్సి ఉందా ఎరువులు వేయాల్సి ఉందా నీటి యాజమాన్యం ఏమైనా పాటించాలా అనే నిర్ణయాన్ని తీసుకోవడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఏవో రాజారావు మాట్లాడుతూ వరి ఉంచిన తర్వాత 45 రోజుల వరకు ఆకులు, పిలకలు కోల్పోయినప్పటికీ తొందరపడి రసాయన పురుగుమందులను వినియోగించ వలసిన పనిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వ్యవసాయ నాయకులు ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

గ్రామసభల్లో తగ్గుతున్న ఓటర్ల భాగస్వామ్యం

విశాలాంధ్ర-మండవల్లి: గ్రామ స్థాయిలో ప్రగతి కార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగాలంటే గ్రామసభల పాత్ర ఎంతో కీలకం. అటువంటి గ్రామసభలు గత కొద్ది రోజులుగా పంచాయతీ కార్యాలయాల వద్ద జరుగుతున్నా ఓటర్లు నామ మాత్రంగానే హాజరు కావటంతో అధికారులు తూతూ మంత్రం గానే గ్రామసభలు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. గ్రామాల్లో అంతంత మాత్రంగానే ప్రచారం నిర్వహించటం, ఒక్కో కార్యదర్శి రెండు నుండి నాలుగు గ్రామాల్లో విధులు నిర్వహించాల్సి రావటం హాజరైన కొద్ది మంది అధికారులకు సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన లేకపోవటంతో మండలంలో కొనసాగుతున్న గ్రామసభల లక్ష్యం నెరవేరటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. కార్యదర్శుల్లో కొందరు కొత్తగా మండలానికి రావటం ఓటర్లు అడిగిన ప్రశ్నలకు తమ వద్ద వివరాలు పూర్తి స్థాయిలో లేవని చెప్పటం ,సమస్యలపై స్పందించాల్సిన ప్రజాప్రతినిధులు సభలకు దుమ్మా కొట్టడం, సమస్యలు ఎక్కువగా ఉన్న గ్రామాల్లోను మండల స్థాయి అధికారులు పాల్గొనకపోవటంతో గ్రామసభలు గతంలో వలే సమస్యలకు పరిష్కార మార్గాలు చూపకుండానే ముగుస్తున్నాయి.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

విశాలాంధ్ర - ఏలూరు : చదువుల తల్లి ,మొదటి భారతీయ మహిళా ఉపాధ్యాయిని, క్రాంతి జ్యోతి మహాత్మా సావిత్రిబాయి పూలే 192 వ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిబా, సావిత్రి పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ కార్యాలయం నందు ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. వేణుగోపాల్ చే విద్యార్థులకు పాఠాలు చెబుతూ నే వివిధ సాంఘిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న 4గురు ఉపాధ్యాయిని లు ఎం .రాధ , పి. కనకదుర్గ ,వరలక్ష్మి , డెబోర, ఆర్ ఐ నాగమణిని బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ పి ఆర్ విటల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పామర్తి ఏసు రాజు, నగర అధ్యక్షులు డా. లక్ష్మీనారాయణ, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లక్కోజు గోపాల చారి,బి సి యాదవ సంఘం నాయకులు యు.గోపాలకృష్ణ , ఎస్ సి నాయకులు అజయ్ బాబు, అజయ్,సి ఆర్ ఆర్ కాలేజ్ ఎల్ వి ఆర్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు పువ్వల ఆంజనేయులు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పోలిశెట్టి వి. నరసింహారావు, షరీఫ్, బీసీ ఎంప్లాయిస్ నాయకులు మట్ట నాగేంద్ర, వి.విజయకుమార్, రాంబాబు, బాలాజీ, ప్రసాద్, ధర్మారావు, సిహెచ్ వీర వెంకయ్య, రాంబాబు,వివిధ బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలానికి 265 కొత్త పింఛన్లు

విశాలాంధ్ర-మండవల్లి : మండలానికి కొత్తగా 265 సామాజిక పింఛన్లు మంజూరైనట్టు మండల పరిషత్తు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్లు వారోత్సవాల్లో భాగంగా జనవరి 5 వ తేదీన మండలపరిషత్తు కార్యాలయంలో శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అధ్యక్షతన పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అధికారులు వివరించారు.జనవరి నుండి వృద్ధాప్య,వితంతు ఫించన్ నెలకు రూ.2750 అందిస్తుండగా వికలాంగుల ఫించన్ యధావిధిగా 3000 అందిస్తున్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

విశాలాంధ్ర-ఉంగుటూరు: పోటీ పడి చదివి మంచి మార్కులతో పాసవ్వాలని లయన్స్ జోన్ చైర్మన్ వంకిన ప్రతాప్ అన్నారు. కాగుపాడు హైస్కూల్ బుధవారం 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. చేబ్రోలు లయన్స్ క్లబ్ వారి ఆర్థిక సహకారం లో 40 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు శీతాల సత్యనారాయణ, కార్యదర్శి అడపా శోభారాణి, ప్రధానోపాధ్యాయిని ఉమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో లూయిస్ బ్రెయిలీ డే సెలబ్రేషన్

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరులో భవిత దివ్యాంగుల పాఠశాలలో బుధవారం లూయిస్ బ్రెయిలీ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. సర్పంచ్ బండారు సింధు మధుబాబు పిల్లల చేత కేక్ కట్ చేశారు. ఉపసర్పంచ్ పాతూరి జగదీష్ , మండల దివ్యంగుల సంక్షేమ సంఘం రాంబాబు దుర్గారావు, సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ గంగరత్నం, విలీన ఉపాధ్యాయులు రాజు, విమల తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం ఉప్పాకపాడు పాఠశాలను బుధవారం వెలుగు ప్రాజెక్టు మేనేజర్ జి.వి.పద్మావతి నాడు నేడు ఫేజ్2 పనులు పరిశీలించారు. మంజూరైన రివాల్వింగ్ ఫండ్ వంద శాతం ఖర్చు చేశారని, జగనన్న గోరుముద్ద, పాఠశాల పరిశుభ్రత, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లు శ్రీను తెలియజేసారు.

పింఛను కానుక పంపిణీ

విశాలాంధ్ర - నిడమర్రు: పెన్షన్ కోసం ఎవరి దగ్గరికి వెళ్లి చేతులు కట్టుకోవాల్సిన అవసరం లేదని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు వాసు బాబు అన్నారు. బుధవారం నిడమర్రు మండలం, బువ్వనపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ పెన్షన్ కానుక పెంపు, కొత్త పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాదయాత్రలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు కోడే కాశీ, వైఎస్ఆర్ నిడమర్రు మండల కన్వీనర్ సంకు సత్య కుమార్, ఎంపీడీవో ప్రకాష్, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీకి ప్రజాదరణను చూసి ఓర్వలేని సీఎం

విశాలాంధ్ర -కైకలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారా లోకేష్ సభలకు, పర్యటనలకు వస్తున్న ప్రజాదరణ చూసి వైయస్ జగన్ రెడ్డి కి భయం పట్టుకుందని అందుకే జి.ఓ నెంబరు 1 ని అమలు చేయాలని చూస్తున్నాడని తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ అన్నారు.కందుకూరు,గుంటూరు దుర్ఘటనలతో చంద్రబాబు తక్షణమే స్పందించి మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షలు చొప్పున 8 మంది కుటుంబ సభ్యులకు 2 కోట్లు రూపాయలు సాయం చేస్తే కనీసం ప్రభుత్వం నుంచి జగన్ రెడ్డి స్పందించక పోవటం సిగ్గు చేటన్నారు. జి.ఓ 1 అమలు చేయాలని చూడటం తన అహంకార రాజకీయానికి నిదర్శనమని పేర్కొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వారికి రూ.10వేలు జరిమానా

విశాలాంధ్ర - భీమడోలు : మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన 11 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి భీమడోలు కోర్ట్ లో హాజరు పరచగా మేజిస్ట్రేట్ టి. ఆదిత్య రిషిక్ ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున మొత్తం రూ. 1లక్షా10వేలు జరిమానా విధించినట్లు భీమడోలు పోలీసులు తెలిపారు.

సచివాలయ సిబ్బంది మెరుగైన సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర- నరసాపురం : సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించడంతో పాటు, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆదేశించారు. పురపాలక సంఘం పరిధిలో 7వ వార్డులో ఉన్న 3వ సచివాలయంను జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో వుండి, ప్రజలు సంతృప్తి చెందేలా మెరుగైన సేవలు అందించాలన్నారు.సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ పౌర సేవలను విస్తృతంగా అమలు చేసి ప్రజల నుంచి అందిన దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా సచివాలయం రికార్డులను, అటెండెన్స్ రిజిస్టర్ ను క్షుణ్ణంగా జిల్లా కలెక్టరు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎం .సూర్య తేజ, డి ఇ వో ఆర్. వెంకట రమణ, తహాశీల్దారు యస్ యం ఫాజిల్ , ఎంపీడీవో వై ఎన్ శివప్రసాద్ యాదవ్ ,గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్లు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : అర్హులైన ప్రతివారికి జగనన్న పింఛన్లు అందజేయడం జరుగుతుందని చింతలపూడి ఎమ్మెల్యే వీ.ఆర్.ఎలీజా అన్నారు. బుధవారం స్థానిక రాజా రాణి కళ్యాణ మండపంలో జంగారెడ్డిగూడెం అర్బన్,రూరల్ పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమం వేర్వేరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతలపూడి ఎమ్మెల్యే వీ.ఆర్.ఎలీజా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లుగా పింఛను రూ.2750లు పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి, కమిషనర్ పి. భవానీ ప్రసాద్,ఎంపిపి కొదమ జ్యోతి,జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ రీజనల్ చైర్ పర్సన్ వందనపు సాయి బాల పద్మ,సొసైటీ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడ్డ ప్రభుత్వం

విశాలాంధ్ర -కైకలూరు : ఇచ్చిన మాటకు కచ్చితంగా నిలబడి పెన్షన్ల సొమ్మును పెంచి అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు కైకలూరు నియోజకవర్గం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్ఆర్) అన్నారు. కైకలూరు మార్కెట్ యార్డ్ ప్రాంగణంలోని రైతు కళ్యాణ మండపంలో కైకలూరు మండలంలో నూతనంగా మంజూరైన 310 మంది లబ్ధిదారులకు పెన్షన్లను ఎమ్మెల్యే డిఎన్ఆర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు అడవి వెంకట కృష్ణ మోహన్ అధ్యక్షత వహించగా జడ్పిటిసి కురెళ్ల బేబీ, ఏఎంసీ చైర్మన్ దండే పుష్పలత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు మహమ్మద్ జహీర్,కైకలూరు గ్రామ సర్పంచ్ డి ఎం నవరత్నకుమారి,తలారి మణీజాన్, జయ మంగళ కాసులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందనివారని గుర్తించండి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : వై సీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయటమే ధ్యేయంగా పనిచేస్తుందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుధవారం తాటి యాకలగూడెం పంచాయతీ పరిధిలో మూడు బర్రింకలపాడు గ్రామాలలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భరింకలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించి ఎంపీడీవో కార్యాలయంలో 156 నూతన పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో విద్యకు పెద్ద పీట వేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గురుకుల గిరిజన ఆశ్రమ బాలుర కళాశాలలో రూ.96 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపీపీ కె. పోచమ్మ, వైసీపీ మండల కన్వీనర్ గూడవల్లి శ్రీనివాసరావు, ఎంపీడీవో కె. మంగతాయారు, తహసీల్దార్ గద్దం ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - గణపవరం : గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గణపవరం సరిపల్లి సచివాలయంలో, వల్లూరు సచివాలయ పరిధిలోని వీరేశ్వరపురం లలో సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్ర మం నిర్వహించినట్లు పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ పి హెచ్ ఆర్ ఎస్ సంతోష్ , డాక్టర్ పి. కిరణ్మయి తెలిపారు. ప్రత్యేకంగా మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ మొదటి డోస్ తో పాటు ఐపివి3 డోస్ ను పిల్లలకు టీకాలు వేసినట్లు తెలిపారు. సాధారణ వాక్సిన్‌తో పాటు ఇంజెక్టబుల్ పోలియో వ్యాక్సిన్ ప్రతినెల మూడవ డోసు ఇస్తారని తెలియజేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం గణపవరంలో జరిగింది. 35 మందిని పరీక్షించి మందులు ఇచ్చినట్లు డాక్టర్ సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జె విల్సన్ బాబు, పీ.హెచ్.ఎన్ జి. వరలక్ష్మి, హెచ్‌వి పద్మరాగం, ఏఎన్ఎం జయమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ ఎం. ఎస్ యోహాన్, వి. కవిత, ఆశ కార్యకర్తలు చిలకా సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

సర్ లూయి బ్రెయిలీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఏలూరు : అంధులకు న్యాయ సేవ అధికారిక సంస్థ ద్వారా అవసర మైన వారికి సివిల్, క్రిమినల్ కేసులకు ఉచితంగా న్యాయ సలహాలు అందిస్తామని జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి జి.రాజలక్ష్మి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం దగ్గర ఉన్న గిరిజన భవనంలో లాయీ బ్రెయిలీ 214వ జయంతి వేడుకలు విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఏలూరు కార్యదర్శి జి.రాజేశ్వరి మాట్లాడుతూ అర్హత గల అంధులకు సివిల్, సంబంధించిన ఆస్తి తగాదాలు, పరిష్కరించ తగిన ఉన్న క్రిమినల్ కేసులు న్యాయ సేవాధికార సంస్థ లాయర్లు చే దరఖాస్తులను ఫైల్ చేయించి ఉచిత న్యాయసలహాలు అందజేస్తామని తెలిపారు. జిల్లా విజువల్ చేంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి డి ఎస్ వీరభద్రరావు, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ బి. రామారావు, యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.గిడిఎన్, పశ్చిమగోదావరి జిల్లా యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీను, వెల్ఫేర్ ఆఫ్ అసోసియేషన్ ఎస్ జి టి పి. కిషోర్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఏలూరు ప్రెసిడెంట్ కే. జయరాజు. తదితరులు ప్రసంగించారు. అంధులైన యూనియన్ నాయకులకు డిఆర్ఓ, ఏ వి ఎస్ ఎన్ మూర్తి న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి మెమొంటోను అందజేశారు. తొలుత బ్రెయిలీ చిత్రపటం వద్ద జిల్లా రెవెన్యూ అధికారి ఏవిఎస్ఎన్ మూర్తి జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ కార్యదర్శి రాజ్యలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని అంధులు హాజరయ్యారు.

జీవో1 అత్యంత హేయం

విశాలాంధ్ర-గోపాలపురం : ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను హరించే ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు తెలిపారు. బుధవారం స్థానిక చెక్పోస్ట్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన ప్రజారాజ్యం పార్టీ స్థూపాన్ని, జనసేన పార్టీ క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఓడిపోతాననే భయంతో ప్రతిపక్ష పార్టీలపై భావ స్వేచ్ఛ ప్రకటనపై జీవో నెంబర్1 తీసుకురావడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తి స్వేచ్ఛను బావ ప్రకటనను తెలియజేయడం రాజ్యాంగం కల్పించిందని దానిని పరిరక్షించవలసిన ప్రభుత్వాలు ప్రతిపక్షాల దాటికి తట్టుకోలేక అడ్డగోలు జీవోలను తేవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గణపతి, అనిశెట్టి గంగరాజు, సనమల వేణు మాధవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మడ అడవుల పరిశీలన

విశాలాంధ్ర - నరసాపురం : మండలంలోని బియ్యపు తిప్ప గ్రామంలో పరిసరాల్లో ఉన్న అటవీ భూములను బుధవారం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పరిశీలించారు. ఈ భూములు ఎన్ని ఎకరాల వరకు విస్తరించి ఉన్నాయి, ఈ భూములు ఎవరైనా ఆక్రమించారా తదితర వివరాలను సంబంధింత తహాశీల్దారును జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎం .సూర్య తేజ , తహాశీల్దారు యస్ యం ఫాజిల్ , ఎంపీడీవో వై ఎస్ యస్ శివప్రసాద్ యాదవ్ , రెవెన్యూ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

మాల మహాసేన రాష్ట్ర యువజన అధ్యక్షులుగా సాయి మనోజ్

విశాలాంధ్ర - ఏలూరు : మాల మహాసేన రాష్ట్ర యువజన అధ్యక్షులుగా నున్న సాయి మనోజ్, రాష్ట్ర మీడియా కన్వీనర్ గా సరిపల్లి పెద్దిరాజు ను నియమిస్తున్నట్లు మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలాగా రవికుమార్ ప్రకటించారు. బుధవారం ఏలూరులో మాల మహాసేన జాతీయ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. తొలుత నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం జాతీయ కార్యాలయంలో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న దళిత సామాజిక వర్గాలకు పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నూతన కార్యవర్గం, మాల మహాసేన సైనికులు కష్టపడి పనిచేసే దళిత సామాజిక వర్గానికి ధైర్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. మే నెలలో జరగనున్న దళిత గర్జన గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర మాల మహాసేన కార్యనిర్వాహక అధ్యక్షులు ఎరికిపాటి విజయ్, మాల మహాసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుదాసి రవికుమార్, జాతీయ సలహాదారు గాలి ప్రసాద్ , జాతీయ ప్రధాన కార్యదర్శి పల్లె%శీ% ఏడుకొ%శీ%డలు, ఏలూరు జిల్లా అధ్యక్షులు కొమ్మిన ఆగస్టిన్, కర్నికోటి దిలీప్, బోడా గంగాధర్, ప్రతిపాటి వినీత్, చేబ్రోలు విద్యాసాగర్, కోఆర్డినేటర్ పీటర్ జోసెఫ్, బండి ప్రదీప్, మోతా శైలజ ,తదితర తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టూడియోలో కెమెరాలను దొంగిలించిన దొంగలు

విశాలాంధ్ర - కలిదిండి : ఫోటో స్టూడియోలో కెమెరాలను దొంగిలించినట్లు స్థానిక పోలీసులు బుధవారం తెలిపారు. వారి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మూలలంక శివారు సత్యనారాయణ నగర్ కు చెందిన కడగాని. కుమారి, రమేష్, ఫ్యాన్సీ అండ్ ఫోటో స్టూడియో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం రాత్రి దొంగలు షాప్ తాళాలు పగలగొట్టి టేబుల్స్ లో దాచిన నికాన్ జెడ్ 6 టు కెమెరా కిట్, డి 90 కెమెరా కిట్, మరియు కెమెరా బ్యాగ్ లు, ఒక సెల్ ఫోన్, షాపులో దాచిన రూ3 లు దొంగిలించినట్లు కడగాని. కుమారి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఏ ఎస్ ఐ కుమార్, ప్రసాద్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు, సర్పంచి మహాదేవ. విజయబాబు, యూనియన్ అధ్యక్షులు, శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు వీర్రాజు, సెక్రటరీ జోసఫ్, కోశాధికారి దుర్గారావు, యూనియన్ సభ్యులు ఫోటోగ్రాఫర్ రమేష్ పరామర్శించారు.

ఎఎస్ఐకు సన్మానం

విశాలాంధ్ర-టి నరసాపురం : టి నరసాపురం పోలీసుస్టేషన్ లో ఎఎస్ఐ గా పనిచేస్తూ ఎస్సైగా పదోన్నతి పొంది బీమవరం బదిలీపై వెళుతున్న ఎఎస్ఐ కె. నాగేశ్వరరావు ను స్థానిక పోలీస్ స్టేషన్ లో జీలుగుమిల్లి సిఐ జి. వెంకటేశ్వర రావు, ఎస్సై కె.సతీష్ కుమార్ లు బుధవారం సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లుగా స్థానిక పోలీసుస్టేషన్ లో అందించిన సేవలు అబినందనీయమని కొనియాడారు. ఎసై గా ప్రమోషన్ పొందిన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్ళు రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేరుపాలెం బీచ్ పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - మొగల్తూరు : పేరుపాలెం బీచ్ లో ఆక్రమణలు తొలగించిన ప్రాంతాన్ని , సబ్ కలెక్టరు, తహశీల్దారు, మండల సర్వే అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు బుధవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ప్రభుత్వ భూములు పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అనుమతులు లేకుండా ఎటువంటి కట్టడాలు గాని ఆక్రమణలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టరు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజ,తహశీల్దారు జి. అనితా కుమారి,సర్వే సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగులో బింబిసార సినిమా, చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్ ప్రసారం

విశాలాంధ్ర -రాజమండ్రి : జీ తెలుగు ఛానల్ లో బింబిసార సినిమా ను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా ప్రసారం చేయబోతున్నామని, ఈ సినిమాను జనవరి 8, 2023 సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేస్తున్నామని ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. సినిమా కథ విషయానికి వస్తే%శొ%బింబిసారుడు మహాక్రూరుడని అధికారమే పరమావధిగా త్రిగర్తల సామ్రాజ్యాన్ని పరిపాలిస్తుంటాడని, మాయ అద్దం దొరకడం, ఆ అద్దం వలన అతనికి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి, ధన్వంతరిని దక్కించుకోవాలన్న దుష్టుల ఆకాంక్ష ఫలించిందా అనేది మిగిలిన కథ అన్నారు. చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి అనే సీరియల్ ను ప్రసారం కాబోతోందని, ఈ సీరియల్ జనవరి 9 సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2.30లకు ప్రసారం అవుతుందన్నారు. ఈ సీరియల్ భాగ్యలక్ష్మి అనే అమ్మాయి చుట్టూ తిరుగుతుందని, భాగ్యలక్ష్మి ఉన్నత భావాలు గల అమ్మాయి. తనకు ఉన్నా లేకపోయినా ఎదుటివారికి ఎల్లవేళలా సాయం చేయాలనే మంచి మనసు కలిగి ఉంటుందని, మరోవైపు మిత్రా గ్రూప్ ఆఫ్ కన్స్ట్రక్షన్ కంపెనీ వారసుడు మిత్రా నందన్. తన కష్టంతో కంపెనీని ఉన్నత స్థాయికి తీసుకువెళ్తాడు. డబ్బుంటే ఏదైనా సాధించవచ్చు అనే మనస్తత్వం కలిగినవాడు. విరుద్ధ భావాలున్న వీరిద్దరి జీవితాలు, పెళ్లి తర్వాత ఎలా మారాయి అనేదే అసలు కథ అన్నారు.

శ్మశాన వాటికల ఏర్పాటుకు భూసేకరణ చేయాలి

- జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ జేవీ మురళి

విశాలాంధ్ర- భీమవరం : జిల్లాలో స్మశానవాటికల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి మురళి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వి మురళి పలు రెవిన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్మశాన వాటికల ఏర్పాటుకు ఇప్పటికే గ్రామాల్లో గుర్తించిన భూమిని ఎస్ సి వర్గాల స్మశాన వాటికల ఏర్పాటు నిమిత్తం పంచాయతీలకు తీర్మానాలను పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మిగతా వర్గాలకు అవసరమైన భూమిని గుర్తించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో నర్సాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ, భీమవరం ఆర్డీవో దాసిరాజు, జిల్లా కోపరేటివ్ అధికారి ఎం.రవికుమార్, సర్వే, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైస్ మిల్లుల అక్రమాలు అరికట్టాలి

ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర- కాళ్ళ : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ను కొనుగోలు చేయకపోవడం తో రైతులు రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేశారు. వివరాల్లోకి వెళ్తే ఆకివీడు కు సంబం ధించిన ధాన్యం ఆన్ లైన్ ద్వారా కాళ్ళ లోని గునుపూటి యర్రయ్య రైస్ మిల్లుకు ధాన్యం తీసుకురాగా ,మిల్లు యాజమాన్యం చిన్నపాటి లోపాలను చూపిస్తూ 75 కేజీ ల ధాన్యం ప్రభుత్వ ధర రూ.1530ఉండగా రూ.1000 రూ:ధర ఇస్తామని చెప్పడంతో సుమారు 350 బస్తాలు రూ.2 లక్షలు పైబడి నష్టపోవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దిక్కుతోచని స్థితిలో వారు అధికారులను ఆశ్రయించగా,వారి వద్ద నుండి సరైన స్పందన రాకపోవడంతో, ఒక ప్రక్క లారీ కిరాయి రోజుకి రూ.10 వేలు చెల్లించాల్సిన పరిస్థితిలో మిల్లర్ మోసం భరించలేక రైతుకు న్యాయం చేయాలని, మిల్లర్ దోపిడీని అరికట్టి,వారిపై చర్యలు తీసుకోవాలని రహదారిపై ధర్నా నిర్వహించారు. సమాచారం తెలిసిన ఉండి శాసన సభ్యులు ఎం.రామ రాజు రైతులకు సంఘీభావంగా రోడ్డుపై బైఠాయించారు. రైతులు వద్దకు చేరుకున్న తహశీల్దార్ రైతు సంఘ నాయకులు పరిస్థితి ని ఆర్.డి.ఓ డి.రాజు దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. పౌర సరఫరాల డి.ఎం శివ రామ ప్రసాద్ ఘటన స్థలానికి సిబ్బంది తో వచ్చి శాసన సభ్యుల సమక్షంలో పరిశీలించి సంప్రదింపులు జరిపి ధాన్యం కొనుగోలు చేసేందుకు కిరాయిలో సగం చెల్లించడానికి యాజమాన్యం అంగీకరించడంతో ధర్నా విరమించారు. రైస్ మిల్లుల యజమానిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపడుతామని భరోసా ఇచ్చారు.ఎం.ఎల్.ఎ రామరాజుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలిదిండి శ్రీనగేష్ రాజు,భూపతిరాజు తిమ్మరాజు తో పాటు రైతులు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బిల్లులు మంజూరు

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ నున్న వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా భీమవరం, వీరవాసరం మండలాలకు సంబంధించి 4 ఓహెచ్ బిల్లులు (ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు) మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు వాటర్ గ్రిడ్ పథకాన్ని నిర్మించేందుకు ముఖ్యమంత్రి జగన్ ఇటీవల నరసాపురంలో శంకుస్థాపన కూడా చేశారన్నారు. గోదావరి నుండి నేరుగా పైపుల ద్వారా నీటిని మంచినీటి చెరువులకు మళ్లించి అక్కడినుండి ఓహెచ్ఆర్ ల ద్వారా శుద్ధిచేసిన మంచి నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. నియోజక వర్గంలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో డిఈ కే ధనానంద్, జెఈ కనకరావువులు పాల్గొన్నారు.



చీకటి జీవో రద్దు చేయాలి

విశాలాంధ్ర -కైకలూరు : రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం పట్టణం లోని ఇస్లాం పేట లో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి జయమంగళ వెంకటరమణ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనను అడ్డుకోవటాన్ని నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జయ మంగళ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఈ చీకటి జీవాలను రద్దు చేయాలన్నారు. చంద్రబాబు నాయుడు చేపట్టిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కొనసాగేలా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం నల్ల బ్యాడ్జీలు నల్లబెలూన్ లతో నిరసన తెలియజేసి అనంతరం ప్రజాస్వామ్యానికి విరుద్ధం గా విడుదల చేసిన జి ఓ ను చింపివేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పెన్మెత్స త్రినాథరాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం. డి జానీ, రాష్ట్ర తెలుగురైతు అధికారప్రతినిధి సయ్యపరాజు గుర్రాజు,రాష్ట్ర వాణిజ్యవిభాగం ప్రధానకార్యదర్శి పైడిమర్రి జె.ఎస్ మాల్యాద్రి, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు లక్ష్మీరాణి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బంగారయ్య శర్మ ఆధ్యాత్మిక ప్రవచనం

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక శ్రీ శారదా సంగీత కళా సమితి ఆధ్వర్యంలో టిటిడి కళ్యాణమండపంలో నిర్వహిస్తున్న 24వ త్యాగరాజ ఆరాధనోత్సవ కార్యక్రమం రెండవ రోజు బుధవారం బ్రహ్మశ్రీ శ్రీనివాస బంగారయ్య శర్మచే "భజగోవిందం" ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. బ్రహ్మశ్రీ బంగారయ్య శర్మ ఆదిశంకరాచార్యులు అందించిన భజ గోవింద శ్లోకాలను సరళమైన రీతిలో వివరించి వాటిలోని అంతరార్థాన్ని భక్తులకు వినిపించగా ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. విశిష్ట అతిథిగా వేదమూర్తులు, మహా మహెపాధ్యాయ, బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి, అతిథిగా తమలంపూడి సత్యవతి, సౌజన్య కర్త సత్తి బులి స్వామి రెడ్డి పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ బంగారయ్య శర్మ ప్రవచనం రేపు కూడా కొనసాగుతుందని ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు తమలంపూడి చిన ఆదిరెడ్డి చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైసిపి అనపర్తి పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణా రెడ్డి, సమితి సభ్యులు వెంకట మునీశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి (సక్కు), మారెళ్ళ శ్రీకృష్ణ ఫణీంద్ర, సత్తి రామారెడ్డి, పాలి ఆంజనేయులు పాల్గొన్నారు.